క్లుప్తంగా

వార్డుల పునర్విభజన ముసాయిదా ప్రదర్శన

- చీమకుర్తి పట్టణాన్ని 20 నుంచి 27 మున్సిపల్ వార్డులుగా విభజన


మున్సిపల్ వార్డుల విభజన ముసాయిదాను ప్రదర్శిస్తున్న కమిషనర్ రామకృష్ణయ్య, మేనేజర్ రాజు

చీమకుర్తి: చీమకుర్తి గ్రేడ్–2 మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న 20 వార్డులను 27 వార్డులుగా పునర్విభజిస్తూ రూపొందించిన ముసాయిదా ప్రతులను సోమవారం పలు ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించినట్లు కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. వాటికి సంబంధించిన ప్రతులను మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాజుతో పాటు ఇతర సిబ్బందితో కలిసి కమిషనర్ ప్రదర్శించారు. తహసీల్దార్ కార్యాలయం, పోస్టాఫీస్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు మున్సిపాలిటీలోని అన్ని సచివాలయ కేంద్రాలలోని నోటీస్ బోర్డులలో ప్రదర్శించినట్లు వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు వార్డుల విభజనలో మున్సిపాలిటీలోని ఉత్తరము నుంచి మొదలు పెట్టి తూర్పు, దక్షిణము, పడమర దిశల మీదుగా క్లాక్‌వైజ్ డైరెక్షన్‌లో 27 వార్డులను విభజించినట్లు కమిషనర్ తెలిపారు. వార్డుల పునర్విభజనలో ఎవరికైనా అభ్యంతరాలుంటే వచ్చే నెల 6వ తేదీ లోపు చీమకుర్తిలోని మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని కమిషనర్ తెలిపారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

తాళ్లూరు: మహిళల ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తంగా ఆరోగ్యంగా ఉన్నట్లని సర్పంచ్ షేక్ వలి, ఉప సర్పంచ్ ఖాశీం సైదా అన్నారు. సోమవారం మండలంలోని రజానగరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ- స్వశక్త్ పరివార్ అభినయ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళ స్క్రీనింగ్ ద్వారా చేసే పరీక్షలు ఉపయోగించుకోవాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

కూటమి అరాచకాలకు బుద్ధి చెబుదాం

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): కూటమి ప్రభుత్వ అరాచకాలు, కుతంత్రాలను వైఎస్సార్ సీపీ డిజిటల్ యాప్లో నమోదు చేసి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే వారికి బుద్ధి చెబుదామని పార్టీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అన్నారు. సోమవారం సంతనూతలపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపా చెంచిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాలు, అక్రమ కేసులు, అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా వారిని పోలీస్ శాఖ ద్వారా ఇబ్బందులకు గురిచేస్తూ తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిని కూటమి ప్రభుత్వంలోని ఏ నాయకుడైనా ఇబ్బందులకు గురిచేసినా, అధికారులు తప్పిదాలు చేస్తూ పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసినా అటువంటి వారిపై రాబోయే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారన్నారు. అనంతరం డిజిటల్ బుక్ యాప్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రవణమ్మ, సొసైటీ మాజీ అధ్యక్షుడు దుంపా ఎలమందరెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు మొలకలపల్లి సీతమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు తేళ్ల అనిల్ కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, సంతనూతలపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజి ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న దుంపా చెంచిరెడ్డి, నాయకులు

వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ యాప్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు వారికి అండగా నిలుస్తుందని ఆ పార్టీ చీమకుర్తి రూరల్ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చీమకుర్తిలోని బూచేపల్లి కార్యాలయంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, పలువురు నాయకులతో కలిసి క్యూ ఆర్ కోడ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ బుక్ పేరుతో టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ నాయకులపై ఇష్టమొచ్చినట్లు దాడులు చేయటం, చిత్రహింసలు పెట్టటం, అధికారం ఉంది కదా అని కేసులు నమోదు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం ఎల్లకాలం ఉండదని, 2029 ఎన్నికలప్పుడు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2029 ఎన్నికలలో కచ్చితంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్‌లో బాధితులు ఫిర్యాదు మేరకు నమోదైన నేరస్తులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని కార్యకర్తలలో మనోనిబ్బరాన్ని కల్పించారు.

మెంటల్ వాస్తవమేనని నిరూపించిన బాలకృష్ణ వ్యాఖ్యలు...

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సైకో అనటం, మెగాస్టార్ చిరంజీవిని చులకనబావంతో తూలనాడటం చూస్తే సినీ నటుడు బాలకృష్ణకు మెంటల్ ఉందని, ఆయన తెచ్చుకున్న సర్టిఫికెట్ వాస్తవమేనని నిరూపితమైందని వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల రూరల్ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు అన్నారు. మహిళలు, బాలకృష్ణ ఫ్యాన్స్‌పై సమయం దొరికినపుడల్లా బాలకృష్ణ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన మానసిక స్థితికి అద్దం పడుతున్నాయన్నారు. తుపాకీతో కాల్పుల ఘటనలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉదార స్వభావంతో వదిలేయకపోతే బాలకృష్ణ భవిష్యత్తు ఏమిటో అప్పుడే బయటపడేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గంగిరెడ్డి సుందరరామిరెడ్డి, గోపురపు చంద్ర, బడే అయ్యపరెడ్డి, పాదిలి కాశి, చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి, గంగిరేకుల వెంకట్రావు, కుంచాల రాంబాబు, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, బొడ్డు కోటేశ్వరరావు, బొంతా సంతోష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


చీమకుర్తిలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జీవనశైలిలో మార్పులతో గుండె జబ్బులు దూరం

ఒంగోలు టౌన్: జీవనశైలిలో మార్పులు చేసుకుంటే గుండె జబ్బులకు దూరంగా ఉండవచ్చని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ప్రపంచ గుండె జబ్బుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, కార్డియాలజిస్టు డాక్టర్ కుంచాల వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య, ఆర్ఎంఓ డాక్టర్ మాధవీలత, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్ నామినేని, డాక్టర్ అషోది సాయిమనిషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హృదయ స్పందన కోల్పోవద్దు...

హృదయ స్పందనను ఏ దశలోనూ కోల్పోవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 వరల్డ్ హార్ట్‌డే నిర్వహిస్తోందని జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి అన్నారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఫిట్‌నెస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హాస్పిటల్ డాక్టర్లు చవల ప్రకాష్, అనిల్ కుమార్, అనపర్తి శ్రీనివాసరావు, శ్రీధర్ చిపుకుల, ఎస్.రాధ, పోకూరి శ్రీనివాస్, సాత్విక్, సువర్ణరాజు, మహేష్, పవన్ కుమార్, గోనుగుంట్ల శ్రీనివాస్, జయవర్ధన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణారెడ్డి

కోవిడ్ పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

- ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు నిరసన

ఒంగోలు సబర్బన్: కోవిడ్ పారిశుధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా, యూనియన్ నగర కార్యదర్శి టి.విజయమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు టి.మహేష్ మాట్లాడుతూ ఒంగోలు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కోవిడ్ కార్మికులకు మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. అనేక దఫాలుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అతి తక్కువ వేతనాలతో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉండటం వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. దసరా పండగ పూట కూడా కార్మికులు వేతనాలు వస్తాయో రావోనని భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నెలల తరబడి కార్మికులకు వేతనాలు చెల్లించకపోగా దసరా మామూలు వసూలు చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవడం అనేది దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వేతనాలు చెల్లించటంలో మున్సిపల్ అధికారులు చొరవెందుకు చూపటం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవైపు పని విషయంలో మున్సిపల్ అధికారులు కార్మికులపై ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసరావు, నాయకులు వి.భారతి, కే వంశీ, కె.పద్మ, కమల, మరియమ్మ, బి.దివ్య, బి.కృపాకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న కోవిడ్ పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు

మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్యకు నివాళులు



వేమా యల్లయ్యకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు

చీమకుర్తి: సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్య జయంతి సందర్భంగా సోమవారం చీమకుర్తిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల రూరల్ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి, తెల్లమేకల గాంధీ, యర్రగుంట్ల మోహన్, స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు. వేమా యల్లయ్య ఎమ్మెల్యేగా, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా చీమకుర్తి మండలానికి చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.


నాగులుప్పలపాడులో జీఎస్టీపై మానవహారం నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

నూతన జీఎస్టీతో పేదలకు మేలు

నాగులుప్పలపాడు: నూతన జీఎస్టీ ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు వనగూరే ఆదాయ లబ్ధి గురించి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఎంపీడీవో తేళ్ల రవి కుమార్ సమావేశం నిర్వహించారు. రోజువారీగా ఉపయోగించే చాలా వస్తువులపై నూతన జీఎస్టీ పాలసీలో 0 నుంచి 5 శాతం వరకు మాత్రమే పన్నులు అమలు చేయనున్నట్లు తెలిపారు. 99 శాతం వస్తుసేవలు పన్ను రహితంగా ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అక్టోబర్ 18వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ద్వారా జీఎస్టీ ఫలితాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ టీ ఏడుకొండలు, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.మురళీమోహన్, ఏపీవో డి.రవిబాబు, ఏపీఎం బి.నరేంద్ర, సచివాలయ సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింల మనోభావాలకు విలువ ఇవ్వరా..


కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న ఎస్డీపీఐ పార్టీ నాయకులు

ఒంగోలు టౌన్: పల్నాడు జిల్లా వినుకొండలో ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ముస్లింల మనోభావాలను కించపరుస్తూ పాటను ప్రదర్శించడంపై విద్యాశాఖ మంత్రి లోకేష్ కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్డీపీఐ రాష్ట్ర నాయకుడు షేక్ సత్తార్ డిమాండ్ చేశారు. వినుకొండ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం భవనం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తార్ మాట్లాడుతూ వినుకొండ డిగ్రీ కళాశాలలో పాటకు అనుగుణంగా కాకుండా ఉద్దేశపూర్వకంగా ముస్లిం మహిళలను కించపరిచేలా నృత్యాలు ప్రదర్శించారని వివరించారు. ఈ ఘటనపై నిర్వాహకులను ఎందుకు అరెస్టు చేయలేదని, ముస్లింల మనోభావాలకు విలువ ఇవ్వరా లోకేష్ సార్ అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా వినుకొండ కాలేజీ నిర్వాహకుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలో మైనారిటీ నాయకులు ఖాజావలి, ఖాదర్, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ.. నమోస్తుతే


అచలానందాశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు


సంతపేట సాయిబాబా ఆలయంలో సరస్వతీదేవి అలంకరణలో నాగలక్ష్మి అమ్మవారు, సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు మెట్రో: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా దేవాలయాలలో సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు క్యూ లైన్లలో బారులుదీరారు. ఒంగోలు నగరంలో మహిళా భక్తులతో ఆలయాలలో సందడి నెలకొంది. పలు దేవాలయాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.

చీమకుర్తిలో...

చీమకుర్తి: స్థానిక హరిహరక్షేత్రంలో అమ్మవారు సోమవారం సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్ట్ కమిటీ నిర్వాహకులు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, అతని కుటుంబ సభ్యులతో పాటు స్థానిక భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు స్వీకరించారు. సాక్షిరామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


లాయరుపేట సాయిబాబా మందిరంలో సరస్వతీదేవి అలంకరణ


గంటాపాలెం పార్వతీదేవి అమ్మవారు


మంగమూరురోడ్డులోని గాయత్రీ మందిరంలో కూచిపూడి నృత్యం చేస్తున్న నళినీప్రియ కళానిలయం విద్యార్థులు


బాలాజీరావుపేట కనకదుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు


కొప్పోలులోని చెన్నకేశవ అంజనేయస్వామి దేవస్థానంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న విద్యార్థులు


చీమకుర్తి సాక్షిరామలింగేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీ అలంకరణ


కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు


చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో బాలికల నృత్య ప్రదర్శనలు

బాధితులను బెదిరిస్తున్న వారిని అరెస్టు చేయాలి

ఒంగోలు వన్‌టౌన్: ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులను బెదిరిస్తున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. బొడ్డులూరివారిపాలేనికి చెందిన షెడ్యూల్డు కులాల మహిళ ఎల్లమ్మపై 2023లో అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు కులం పేరుతో దూషించి దాడి చేయడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో రాజీ పడాలని ప్రస్తుతం బాధితులను బెదిరిస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తే ఒంగోలు తాలూకా పోలీసులు విచారణ చేయకుండానే విచారణకు బాధితులు రాలేదని ఫిర్యాదును మూసివేశారన్నారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


ఫీవర్ సర్వే గురించి విద్యార్థులకు వివరిస్తున్న మధుసూదన్‌రావు


కొత్తపట్నం: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఫీవర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి (డీఎంవో) మధుసూదన్‌రావు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఫీవర్ సర్వేను మధుసూదన్‌రావు పర్యవేక్షించారు. ఫీవర్ సర్వేను ప్రతి ఇంటికి వెళ్లి చేయాలని సిబ్బందికి సూచించారు. ఫీవర్ సర్వే వలన వ్యాధులను ముందుగా గుర్తించవచ్చన్నారు. జిల్లా యూనిట్ ఆఫీసర్ సాగర్, కొత్తపట్నం డాక్టర్ శ్రావ్య, సీహెచ్‌వో ఓంకారం, సూపర్‌వైజర్ పి.ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌వోలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ కాలనీలో ఉచితంగా ట్యూషన్


సభలో మాట్లాడుతున్న రిటైర్డ్ హెచ్ఎం సుబ్బారావు

ఒంగోలు టౌన్: నగరంలోని భగత్‌సింగ్ కాలనీలో నిరుపేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ప్రయత్నాన్ని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు టీవీఆర్ సుబ్బారావు అభినందించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు భగత్ సింగ్ పేరు పెట్టుకున్న కాలనీ వాసులు పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెబుతున్న సామ్రాజ్యంను కొనియాడారు. సీఐటీయూ జిల్లా నాయకుడు చీకటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసరావు, టి.మహేష్, ఎస్డీ హుసేన్, భావనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేఎఫ్ బాబు, ఐద్వా నాయకురాళ్లు విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని వినతి


సంతనూతలపాడు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా మండల నాయకులు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): నిత్యావసరాల ధరలు తగ్గించాలని, పేదలకు అందుబాటులో సరుకుల ధరలు ఉండాలని ఐద్వా సంతనూతలపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. చౌక డిపోల ద్వారా బియ్యం, చక్కెర లాంటివి మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన సరుకులు కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంతనూతలపాడు మండల ఐద్వా కార్యదర్శి ఎస్.మాలతి, అధ్యక్షురాలు బి.పద్మ, ఉపాధ్యక్షులు ఎస్కే నాగూర్‌బీ, ఎస్‌కే మస్తాన్, కె.బుజ్జి, అనిత, తదితరులు పాల్గొన్నారు.